

ఆషికా మాయ

అమ్మన్యూస్ పాఠకులకు, శ్రేయోభిలాషులకు, మిత్రులకు ఉగాది శుభాకాంక్షలు

# అమ్మ FLASH 5pm

08. 04. 2024

UGADI SPECIAL


నేతలు రాశిఫలాలు



## రేవంత్‌కు మహర్దశ

తులా రాశి
ఆదాయం -2, వ్యయం 8
రాజపూజ్యం 1, అవమానం 5

తెలంగాణ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిది తులా రాశి. ఆయనకు ఈ ఏడాది ఆదాయం 14, వ్యయం11 ఉన్నాయి. ఇక రాజపూజ్యం 7, అవమానం 7 అంటోంది తులా రాశి. తులా రాశివారికి ఈ ఏడాది దైవబలం కలిసొస్తుంది. ఏ పని అనుకున్నా ఎంచక్కా పూర్తిచేసేస్తారు. రేవంత్ రెడ్డికి బుధ మహర్ధశ ఉంది. 15ఏళ్ళు తిరుగులేదు.




అమ్మన్యూస్ రాశిఫలాలు



## తిరుగులేని జగన్

మిథున రాశి
ఆదాయం 5, వ్యయం 5
రాజపూజ్యం 3, అవమానం 6

ఏపీ సీఎం వైఎస్ జగన్‌ది మిథునరాశి. ఈ ఏడాది ఆయనకు ఆదాయం 5 అయితే వ్యయం 6 ఉంది. మే తర్వాత ఇబ్బందులు ఉంటాయని రాశిఫలం చెబుతోంది. అయితే కష్టపడ్డా అధికారం మాత్రమే నిలుపుకునే అవకాశం ఉంది. ప్రస్తుతం బుధ మహర్ధశలో ఉన్నాడు. జగన్ కు పదవిలో గండాలు లేవు. మిథున రాశివారికి గతేడాది కన్నా క్రోధి నామసంవత్సరం అద్భుతంగా ఉంటుంది. గురుడు, శని , రాహువులు మంచి స్థానంలో ఉండడం వల్ల వృత్తి వ్యాపారాల్లో ఉన్నత స్థితికి చేరుకుంటారు. మీ తెలివితేటలతో ఎంతటివారినైనా మెప్పించగలరు.




## ఇద్దరు చంద్రులు - ఒకే రాశి



కర్కాటక రాశి
ఆదాయం 14,
వ్యయం 2
రాజపూజ్యం6,
అవమానం 6

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ది, ఏపీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుది కర్కాటక రాశి. ఈ ఏడాది ఆయనకు ఆదాయం 14 అయితే, వ్యయం 2 ఉంది. ఇక రాజపూజ్యం 6అయితే అవమానం 6. శ్రీ క్రోధి నామ సంవత్సరంలో కర్కాటక రాశివారికి అష్టమ శని వల్ల అనారోగ్య సమస్యలు వెంటాడుతాయి.



## ఆదిలాబాద్‌తోనే ఆరంభం

ఘన విజయం సాధిద్దాం.. రాహుల్‌ని ప్రధానిని చేద్దాం
మంత్రి సీతక్క

2లో..

# ఆదిలాబాద్‌తోనే ఆరంభం

## ఘన విజయం సాధిద్దాం.. రాహుల్‌ని ప్రధానిని చేద్దాం

| | | | |
|---|---|---|---|
| బీజేపీ, బీఆర్ఎస్‌లకు బిగ్ షాక్ | బీజేపీ ఎంపీ టికెట్ శించి భంగపడిన డి. శ్రీలేఖ ఆదివాసి | సీతక్క సమక్షంలో చేరికలు | అన్ని దారులూ కాంగ్రెస్ వైపే: సీతక్క |

| | | |
|---|---|---|
| కష్ట పడేవారికి పార్టీలో మంచి భవిష్యత్తు: సీతక్క మహిళలకు తగిన గుర్తింపు | ఎన్నికలేవైనా విజయాలు మనవే | వెడ్మ బొజ్జు, కంది శ్రీనివాస రెడ్డి, ఆడె గజేందర్ ఆధ్వర్యంలో కార్యక్రమం |



**అమ్మన్యూస్ ప్రతినిధి ఆదిలాబాద్ :** రాష్ట్రంలో అన్ని పార్టీల చూపు కాంగ్రెస్ పైనే ఉందని ఎలక్షన్ నాటికి పార్టీ ఎన్నడూ లేనంత శక్తి వంతంగా తయారై విజయ పథంలో దూసుకు పోతుందని మంత్రి సీతక్క అన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు, ఆదిలాబాద్ , బోథ్ అసెంబ్లీ ఇంఛార్జీలు కంది శ్రీనివాస రెడ్డి , ఆడె గజేందర్ ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బూత్ లెవెల్ ఏజెంట్ల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ నుండి పలువురు కౌన్సిలర్లు పార్టీలో చేరారు. బీఆర్ ఎస్ నుండి 3 వ వార్డు కౌన్సిలర్ సాయి ప్రణయ్ ,మాజీ జడ్పీటీసీ కొండ గంగాధర్, 7 వ వార్డు కౌన్సిలర్ అంజు పారిక్ రావు,3 వ వార్డు నుండి శంకర్, 35 వ వార్డు ప్రెసిడెంట్ అతిక్ ఉర్ రెహమాన్, మాజీ కౌన్సిలర్ ఖలీల్ , ఆనంద్ ,ఆకాష్ ,అజయ్, మాధస్తూ మహేందర్, కావటి మోహన్ ,సూరజ్ సోన్కాంబ్లె, రఘునాథ్ ఆడే ,అనుదీప్, అలాగే బీజేపీ ఎంపీ టికెట్ ఆశించి భంగపడిన డి. శ్రీలేఖ ఆదివాసి తన భర్త ప్రశాంత్ తో కలిసి కాంగ్రెస్ లో చేరారు, సుజయ్, బాలాజీ, సందీప్, రాథోడ్ సురేందర్, జాదవ్ తరుణ్, నారాయణ, నవీన్ జాదవ్, సంతోష్,శ్రావణ్,మహేందర్, శ్రీకాంత్, దీపక్ పలువురు బీజేపీ పార్టీ నుండి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి మంత్రి సీతక్క కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సత్తు మల్లేష్, ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ , బోథ్ నియోజక వర్గాల ఇంఛార్జిలు కంది శ్రీనివాస రెడ్డి , ఆడె గజేందర్, అనిల్ ,బూత్ ఏజెంట్లు , కోఆర్డినేటర్లకు శిక్షణ నిచ్చేందుకు హైదరాబాద్ నుండి వచ్చిన పార్టీ ప్రముఖులు , జిల్లా ముఖ్యనాయకులు ఆదిలాబాద్ ,బోథ్ , ఖానాపూర్ నియోజక వర్గాల బూత్ ఏజెంట్లు , కో-ఆర్డినేటర్లు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.









# సింహరాశే సూపర్ స్టార్

## నేతలు.. రాశిఫలాలు

**అమ్మన్యూస్, హైదరాబాద్:** 2024లో ఈ 4 రాశుల వారికి రాజకీయం అనుకూలం..ఇతరులను విజయపథంలో నడిపించడంలో వీరికి అసాధారణ లక్షణాలు ఉన్నాయట. మరి ఆస్ట్రాలజీ ప్రకారం 2024లో ఏ రాశుల వారు ఉత్తమ నాయకులు అవుతారో ఎవరు రాజకీయంగా చక్రం తిప్పుతారో చూద్దామా..!

### సింహ రాశి

సింహరాశికి ఇతరులను నడిపించే మరియు ప్రేరేపించే సహజమైన సామర్థ్యం ఉంతుందట. వారి నాయకత్వ శైలిలో ఆత్మవిశ్వాసం..కరుణ మరియు వారి చుట్టూ ఉన్నవారిని ప్రేరేపించే సహజ సామర్థ్యం పుష్కలంగా ఉంటాయట.2024లో సింహరాశి వారు తమ టీమ్‌లను ఉత్సాహపూరితమైన పనులను పూర్తి చేయడంలో నేర్పుతో స్ఫూర్తినిస్తూ బలమైన రాజకీయ నాయకులుగా స్థిరపడతారట.

### మేషరాశి

మేష రాశిలో జన్మించిన వ్యక్తుల శక్తి మరియు సాహసోపేత స్వభావానికి ప్రసిద్ధి. వారు అచంచలమైన సంకల్పంతో మరియు అడ్డంకులను అధిగమించడానికి నిర్భయ వైఖరితో ముందుంటారట..మేష రాశిలో జన్మించిన నాయకులు తమ సహోద్యోగులకు ప్రతీ విషయాన్నీ లోతుగా ఆలోచించమని మరియు రిస్క్ తీసుకోవాలని ప్రోత్సహిస్తారట.

2024లో మేష రాశి వారికి మేషం శక్తి..శ్రేయస్సు వైపు మార్గనిర్దేశం చేయడానికి వినూత్న నాయకుల కోసం వెతుకుతున్న ప్రజలకు ఒక వరంగా చెప్పుకోవచ్చు.

### మకరరాశి

మకరరాశి వారు నైతిక మరియు క్రమశిక్షణ కలిగిన నాయకులుగా ఉంటారట..వారు నమ్మదగిన మరియు సమర్థవంతమైన నాయకులు ఎందుకంటే వారు సక్సెస్ అనే టార్గెట్ పై దృష్టి పెడతారట..మరియు కష్టపడి పని చేస్తారు.నిర్మాణాన్ని సృష్టించడం ద్వారా.. లక్ష్యాలపై దృష్టి పెట్టడం ద్వారా, మకరం నాయకులు తమ సైన్యాలను 2024లో నిరంతర విజయం మెరుగుదల వైపు నడిపిస్తారట.

### తులారాశి

తులారాశివారు దౌత్యవేత్తలు మరియు దూరదృష్టి గలవారట..వీరు సహజంగానే అసాధారణమైన నాయకులుగా ఎదుగుతారట. వీరు రాజీలో మంచివారు ఎందుకంటే వారు ఇతరుల పోటీ స్వభావాన్ని అదుపులో ఉంచి, రాజీకి కృషి చేయగలరట.2024లో తుల రాశి నాయకులు సమస్యల పట్ల దౌత్యపరంగా వ్యవహరించి..జట్టుకృషిని ప్రోత్సహించడం మరియు ఉమ్మడి లక్ష్యం వైపు వెళ్లడం చేస్తారట., మాజీ కౌన్సిలర్ ఖలీల్ , ఆనంద్ ,ఆకాష్ ,అజయ్, మాధస్తూ మహేందర్, కావటి మోహన్ ,సూరజ్ సోన్కాంబ్లె, రఘునాథ్ ఆడే ,అనుదీప్, అలాగే బీజేపీ ఎంపీ టికెట్ ఆశించి భంగపడిన డి. శ్రీలేఖ ఆదివాసి తన భర్త ప్రశాంత్ తో కలిసి కాంగ్రెస్ లో చేరారు, సుజయ్, బాలాజీ, సందీప్, రాథోడ్ సురేందర్, జాదవ్ తరుణ్, నారాయణ, నవీన్ జాదవ్, సంతోష్,శ్రావణ్,మహేందర్, శ్రీకాంత్, దీపక్ పలువురు బీజేపీ పార్టీ నుండి మంత్రి సీతక్క ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికి మంత్రి సీతక్క కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతించారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, టీపీసీసీ జనరల్ సెక్రటరీ సత్తు మల్లేష్, ఆదిలాబాద్ పార్లమెంట్ అభ్యర్థి ఆత్రం సుగుణ, ఆదిలాబాద్ , బోథ్ నియోజక వర్గాల ఇంఛార్జిలు కంది శ్రీనివాస రెడ్డి , ఆడె గజేందర్, అనిల్ ,బూత్ ఏజెంట్లు , కోఆర్డినేటర్లకు శిక్షణ నిచ్చేందుకు హైదరాబాద్ నుండి వచ్చిన పార్టీ ప్రముఖులు , జిల్లా ముఖ్యనాయకులు ఆదిలాబాద్ ,బోథ్ , ఖానాపూర్ నియోజక వర్గాల బూత్ ఏజెంట్లు , కో-ఆర్డినేటర్లు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ క్రోధినామ సంవత్సరం 2024-2025

ఆదాయ - వ్యయ - రాజపూజ్యం - అవమానం

| రాశి | ఆదాయం | వ్యయం | రాజ పూజ్యం | అవమానం |
|---|---|---|---|---|
| మేషరాశి | 08 | 14 | 04 | 03 |
| వృషభ రాశి | 02 | 08 | 07 | 03 |
| మిథునరాశి | 05 | 05 | 03 | 06 |
| కర్కాటకరాశి | 14 | 02 | 06 | 06 |
| సింహరాశి | 02 | 14 | 02 | 02 |
| కన్యారాశి | 05 | 05 | 05 | 02 |
| తులారాశి | 02 | 08 | 01 | 05 |
| వృశ్చికరాశి | 08 | 14 | 04 | 05 |
| ధనుస్సు రాశి | 11 | 05 | 07 | 05 |
| మకరరాశి | 14 | 14 | 03 | 01 |
| కుంభరాశి | 14 | 14 | 06 | 01 |
| మీనరాశి | 11 | 05 | 02 | 04 |

# బీఆర్ఎస్ అభ్యర్థి వెంకట్రామి రెడ్డిపై కేసు

## ఎలక్షన్ ఫయింగ్ స్కాడ్ ఫిర్యాదు.. ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించారని కేసు ఫైల్



**అమ్మన్యూస్, హైదరాబాద్:** మెదక్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామి రెడ్డికి షాక్ తగిలింది. ఆయనపై తాజాగా కేసు నమోదైంది. లోక్ సభ ఎన్నికల ప్రచారంలో నిబంధనలు ఉల్లంఘించారని ఎన్నికల ఫ్లయింగ్ స్కాడ్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ ఫిర్యాదు మేరకు వెంకటరామిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. కాగా, ఆదివారం అర్ధరాత్రి బీఆర్ఎస్ తరపున పోటీ చేస్తున్న వెంకట్రామిరెడ్డి కొందరు ప్రభుత్వ ఉద్యోగులతో ఓ భవనంలో రహస్యంగా మీటింగ్ పెట్టారని కాంగ్రెస్, బీజేపీ నేతలు ఆరోపించారు. వెంకట్రామిరెడ్డి ఉద్యోగులతో భేటీ అయిన భవనానికి తాళం వేసి పోలీసులకు సమాచారం అందించారు. దీంతో అక్కడి తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఈ క్రమంలో ఎలక్షన్ ఫ్లయింగ్ స్కాడ్ అక్కడకు చేరుకొని పరిస్థితిని పరిశీలించారు. వారిచ్చిన ఫిర్యాదు మేరకు వెంకట్రామిరెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు.


# రేవంత్ రెడ్డి జై తెలంగాణ అన్నాడా?

**ఒక్క పరీక్ష నిర్వహించాడా**

**మాజీ మంత్రి హరీష్ ఫైర్**

**జాబ్‌లు మేమిస్తే వాళ్లు ఇచ్చామంటున్నారు**

**దుబ్బాకలో చెల్లని రూపాయి.. మెదక్‌లో చెల్లుతుందా**



**అమ్మన్యూస్, సిద్దిపేట:** కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలు ఏమయ్యాయని మాజీ మంత్రి హరీష్ రావు ప్రశ్నించారు. సోమవారం సిద్దిపేట జిల్లాలోని మల్లయ్య గార్డెన్స్ లో యువతతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే గ్యారంటీలను అమలు చేస్తామన్నారని, 100 రోజులు గడిచిన హామీలు నెరవేరలేదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని రోజులు ఉంటదో తెలియదని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ పార్టీ ఐదేళ్ల కంటే ఎక్కువ ఏ రాష్ట్రాల్లో లేదని బాంబ్ పేల్చారు. కొన్ని చోట్ల సెల్ఫ్ గోల్‌తో మధ్యలోనే ప్రభుత్వం గాయబ్ అవుతుందని అన్నారు. ఛత్తీస్ ఘడ్, రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్ లలో ఐదేళ్ల కంటే ఎక్కువ లేదని, మళ్ళీ తెలంగాణలో వచ్చేది మనమేనని ధీమాను వ్యక్తం చేశారు. రెండు లక్షల రుణ మాఫీ ఎప్పుడు చేస్తారు. రైతు కూలీలకు రూ. 12వేలు ఇస్తామని చెప్పి ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై తెలంగాణ ప్రజలు ప్రశ్నించాలన్నారు. నిధులు ఎక్కడి నుంచి తీసుకొస్తారో సీఎం రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిందని, కానీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. కాంగ్రెస్ మోసలను ప్రజల దగ్గర ఎండగట్టాలన్నారు. తెలంగాణ రాష్ట్రం వద్దంటూ గన్ను ఎక్కుపెట్టుకుని తిరిగిన వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి అని దుయ్యబట్టారు. రేవంత్ రెడ్డి జై తెలంగాణ అని ఏనాడైనా అన్నారా అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు ఇచ్చిన ఉద్యోగాలను కాంగ్రెస్ ఇచ్చినట్లు ప్రచారం చేసుకుంటుందన్నారు. అదే విధంగా దుబ్బాకలో చెల్లని రూపాయి.. మెదక్‌లో చెల్లుతుందా అని.. బీజేపీ మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్ రావును ఉద్దేశించి కామెంట్స్ చేశారు. సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకున్న బీజేపీ, కాంగ్రెస్ నేతలకు ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని సూచించారు. అవార్డులు ఖిల్లా సిద్దిపేట అని, కేసీఆర్ లేకుంటే అవార్డులు వచ్చేవా అని అడిగారు. బీజేపీ ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు అంటూ మోసం చేశారని మండిపడ్డారు. డీజిల్, పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజలను ఆగం చేశారని, నిరుద్యోగం కూడా పెంచాడని హరీష్ రావు విమర్శించారు.

# 'కవితకు నో బెయిల్'

**ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో మరో షాక్**

**మధ్యంతర బెయిల్‌కు కోర్టు నిరాకరణ**

**కుమారుడి పరీక్షల నేపథ్యంలో పిటిషన్**

**బెయిల్ ఇవ్వొద్దని ఈడీ గట్టి వాదనలు**

**పిటిషన్ కొట్టివేసిన న్యాయస్థానం**

**కవిత నెక్ట్ స్టెప్‌పై ఉత్కంఠ**



**అమ్మన్యూస్, ఢిల్లీ:** ఢిల్లీ లిక్కర్ పాలసీ కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు మరో షాక్ తగిలింది. కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై ఢిల్లీలో రౌస్ అవెన్యూ కోర్టు నేడు తీర్పు వెలువరించింది. ఆమె మధ్యంతర బెయిల్ పిటీషన్‌ను కోర్టు తిరస్కరించింది. కవితకు బెయిల్ ఇవ్వొద్దని కోర్టును కోరిన ఈడీ.. బెయిల్ ఇస్తే సాక్షాలను ప్రభావితం చేస్తారంటూ ఈడీ వాదనలు వినిపించింది. పైగా కవిత రాజకీయంగా పలుకుబడి ఉన్న వ్యక్తి అని, అలాంటి వ్యక్తి బయటకు వస్తే ఈ కేసులో సంబంధిత సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉందని తెలిపింది. 4వ తేదీన తీర్పును రిజర్వ్ చేసిన కోర్టు.. ఇవాళ బెయిల్ నిరాకరిస్తూ తీర్పు ఇచ్చింది. దీంతో బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. కవితకు కోర్టు విధించిన 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీ మంగళవారంతో ముగియనుంది. ఇవాళ కవితకు మధ్యంతర బెయిల్ నిరాకరించడంతో రేపు మళ్లీ తీహార్ జైలు నుంచి తీసుకొచ్చి కోర్టు ముందు హాజరుపరుస్తారు. మరోవైపు కవిత సాధారణ బెయిల్ పిటిషన్‌పై మాత్రం ఈనెల 20 వరకు వాదనలు వింటామని కోర్టు ఇప్పటికే స్పష్టం చేసింది. బెయిల్ నిరాకరణ రేపు కవితను కోర్టులో హాజరుపరచనున్నారు. రేపటితో కవిత జ్యుడీషియల్ రిమాండ్ పూర్తి కానుండగా.. కవిత నెక్ట్ స్టెప్ పైన ఆసక్తి కొనసాగుతోంది. మరోవైపు కవితను ప్రశ్నించేందుకు ఇప్పటికే కోర్టు అనుమతిని సీబీఐ పొందింది. ఈ మేరకు పిటిషన్ దాఖలు చేయగా.. దీనిపై విచారించిన న్యాయస్థానం కవితను విచారించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఫలితంగా కవితను తీహార్ జైలులో సీబీఐ అధికారులు విచారించి స్టేట్ మెంట్ రికార్డు చేయనున్నారు. సీబీఐ విచారణలో కూడా ఢిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో మరిన్ని విషయాలు రాబట్టే అవకాశం ఉంది. ఇక సౌత్ గ్రూప్ అని పిలువబడే థకంలో ఆమె ప్రమేయం ఉందని ఈడీ గట్టిగా ఆరోపిస్తుంది. కవితపై ఉన్న ప్రాథమిక ఆరోపణ, ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) నాయకులకు రిటైల్ జోన్‌లను కేటాయించడంలో ప్రాధాన్యత ఇవ్వడానికి ప్రతిఫలంగా రూ. 100 కోట్ల విలువైన ముడుపులును చెల్లించారని ఈడీ ఆరోపిస్తోంది. ఇక కవిత రెగ్యులర్ బెయిల్ పిటిషన్ పై ఈనెల 20న విచారణ జరగనుంది. రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై ఎలాంటి తీర్పు వస్తుందో గులాబీ శ్రేణుల్లో సర్వత్రా ఆసక్తికరంగా మారింది.

# అద్భుతమైన మెజార్టీ కోసం పాటుపడాలి

## ఆదిలాబాద్ జిల్లా సమావేశంలో మంత్రి సీతక్క



వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండాను ఎగరేయాలని ఆ పార్టీ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పట్టణంలోని ఓ ప్రయివేటు ఫంక్షన్ హాలులో ఆయన అధ్యక్షతన బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డనేటర్ల సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పార్లమెంట్ ఇన్‌చార్జి ధనసరి సీతక్క, ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ప్రతి బూత్ లెవెల్‌లో ఆశించి స్థాయిలో అత్యధిక మెజార్టీ సాధించాలని కంది శ్రీనివాసరెడ్డి పిలుపునిచ్చారు. పార్టీ అధిష్టానం డైరెక్టన్‌లో నడుస్తూ ప్రచారం చేపట్టాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆత్రం సుగుణను గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని

పేర్కొన్నారు. నాయకులు, కార్యకర్తలందరూ విస్తృత ప్రచారం చేయాలన్నారు.

**కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి: ఆడే గజేందర్, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి**

కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసే దిశగా అందరూ కృషి చేయాలని, అప్పుడే అభ్యర్థి గెలుపు సాధ్యమవుతుందని బోథ్ నియోజవర్గ ఇన్‌చార్జి ఆడే గజేందర్ అన్నారు. పట్టణంలోని ప్రయివేటు ఫంక్షన్ హాలులో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డనేటర్ల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అవలంభించాల్సిన వ్యూహాలు, చేపట్టాల్సిన కార్యక్రమాలను వివరిస్తూ దిశా నిర్దేశం చేశారు. సోషల్ మీడియా వేదికంగా బీజేపీ ముందువరుసలో దూసుకెళ్లడానికి ప్రయత్నిస్తోందని, అదే స్థాయిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సైతం ఆ పార్టీకి కౌంటర్ ఇచ్చే విధంగా ప్రచారాన్ని ముమ్మరం చేయాలన్నారు. పార్టీ ఇచ్చిన గ్యారంటీల అమలుతో పాటు పలు సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ప్రజల్లో చైతన్యం తీసుకురావాలన్నారు. ప్రజా పాలనను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ గెలుపు కోసం పాటుపడాలన్నారు. బూత్ లెవెల్ ఏజెంట్లు, కో ఆర్డినేటర్లు తమకు అప్పగించిన బాధ్యతను సమర్ధవంతంగా నెరవేర్చాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేసి ఆదిలాబాద్ పార్లమెంట్‌పై కాంగ్రెస్ జెండా ఎగరేయాలన్నారు.

**బేషజాలు లేకుండా ఇంటింటికీ తిరగాలి: వెడ్మ బొజ్జు, ఖానాపూర్ ఎమ్మెల్యే**

ప్రతి బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డినేటర్లు క్లస్టర్ వారీగా ఇంటింటికీ వెళ్లి ప్రచారం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను వివరించడంతోపాటు ప్రతిపక్షాల ప్రజా వ్యతిరేక విధానాలు ఓటర్లకు వివరించి చైతన్య పర్చాలని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు అన్నారు. పట్టణంలోని ప్రయివేటు ఫంక్షన్ హాలులో ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన జరిగిన బూత్ లెవెల్ ఏజెంట్లు, కోఆర్డినేటర్ల సమావేశానికి ఆయన హాజరయ్యారు. మండల, జిల్లాస్థాయి ఏ లీడరైనా పక్కా ప్రణాళికతో ముందుకుసాగాలన్నారు. అంతేగానీ గొప్పలకు పోయి ఇష్టారీతిన వ్యవహరిస్తే మొదటికే మోసం వస్తుందని స్పష్టం చేశారు. ప్రతి గడపకు..ఇంటింటికీ వెళ్లి విస్తృత ప్రచారం చేపట్టాలని పిలుపునిచ్చారు. మండలాలను విభజించి ప్రచారం చేస్తేనే ఫలితం ఉంటుందని, వీలైనంత ఎక్కువగా ఓటర్లను కలుసుకోవడానికి అవకాశం ఏర్పడుతుందని సూచించారు. బీజేపీ, బీఆర్ఎస్ అవలంభిస్తున్న విధానాలను ఎండగడుతూనే మాయమాటలతో మభ్యపెట్టాలని చూస్తున్న ఆ పార్టీలకు తగినరీతిలో బుద్ధి చెప్పే విధంగా ఓటర్లను జాగృతం చేయాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో అందరూ కృషి చేయాలని పేర్కొన్నారు. ఎలాంటి బేషజాలకు పోకుండా కలిసికట్టుగా ముందుకెళ్తేనే అనుకున్న లక్ష్యాన్ని చేరుకోగలమన్నారు. ఆ దిశగా అందరూ పాటుపడాలని ఆయన పిలుపునిచ్చారు.

**ఆదివాసీ బిడ్డను గెలిపించుకోవాల్సి బాధ్యత మీదే: ఆత్రం సుగుణ, ఎంపీ అభ్యర్థి**

ఆదివాసీ బిడ్డనైన తనను గెలుపించుకోవాల్సిన బాధ్యత మీదేనని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ అన్నారు. 75 ఏళ్ల చరిత్రలో మొట్టమొదటిసారిగా ఆదివాసీ మహిళకు టికెట్ వచ్చిందని, అది తనకే దక్కడం అదృష్టంగా భావిస్తున్నానని చెప్పారు. తన బలం, బలగం, శక్తి అంతా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలేనని అన్నారు. భావిభారత ప్రధానిని చేయడమే లక్ష్యంగా అందరూ కలిసి కట్టుగా పార్లమెంట్ అభ్యర్థినైన తనను గెలిపించుకుని అధిష్టానానికి బహుమతిగా ఇవ్వాలన్నారు. తనకు ఒక్క అవకాశం కల్పించి చట్టసభకు పంపాలన్నారు. ప్రజల గొంతుకగా ఈ ప్రాంత సమస్యలపై తన వాణి వినిపిస్తానన్నారు. ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం పాటుపడతానన్నారు. ప్రజల మనిషిగా మీరో ఒకరిగా ఉంటూ కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానని, తోడునీడై అండగా నిలుస్తానని భరోసా కల్పించారు. ఆదివాసీ బిడ్డగా తనను ఆదరించి అఖండ మెజార్టీతో గెలిపించాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తానన్న నమ్మకం, విశ్వాసం ధృడంగా ఉందని తెలిపారు. అందరూ కంకణబద్ధులై కాంగ్రెస్ గెలుపు లక్ష్యంగా కష్టపడాలని కోరారు.



# సీఎంపై అలా మాట్లాడడం తగదు

## రైతుల పేరిట దొంగ దీక్షలు సిగ్గుచేటు

## కేసీఆర్‌పై మంత్రి శ్రీధర్ బాబు ఫైర్

## ఓడిన మీకు ఓపిక ఉండాలి



**అమ్మన్యూస్, గోదావరిఖని:** ఎన్నికల్లో ఓడిన బీఆర్ఎస్ పార్టీకి ఓపిక ఉండాలని, ప్రభుత్వానికి కనీసం సమయం ఇవ్వకుండా విమర్శలు చేస్తున్నారని మంత్రి శ్రీధర్ బాబు మండిపడ్డారు. సోమవారం గోదావరిఖనిలో కాంగ్రెస్ పార్లమెంటరీ సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీ కృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై కేసీఆర్ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతులు ఎన్నో ఇబ్బందులు పడ్డారని, పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు రైతుల పేరిట దొంగ దీక్షలు చేస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టులో వేల కోట్ల రూపాయల అవినీతి జరిగింది తప్ప పెద్దపల్లి జిల్లాకు చుక్క నీరు రాలేదన్నారు. ప్రాజెక్టు నిర్మాణం వల్ల ఎంతో మంది రైతులు భూములు, ఉపాధి కోల్పోయారన్నారు. పదేళ్లపాటు రైతుల కష్టాల గురించి ఆలోచించని బీఆర్ఎస్ నేతలు రైతుల పేరిట దొంగ దీక్షలు చేయడం సిగ్గుచేటన్నారు. ప్రకృతి వైపరీత్యం వల్ల కరువు ఏర్పడితే ఎంపీ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ తెచ్చిన కరువుగా అసత్యపు ఆరోపణలు చేస్తున్నారన్నారు. విద్యుత్ కోతలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మోడల్ ఎమ్మెల్యే అని, జెన్కో విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం గత 100 రోజుల్లో వెయ్యి సార్లు ముఖ్యమంత్రి, ఆర్థిక శాఖ మంత్రితో పాటు సహచర మంత్రులందరినీ అడిగారన్నారు. ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ఇప్పుడు చేస్తామని, సింగరేణి నిధులను ఈ ప్రాంత అభివృద్ధి కోసం వెచ్చించేందుకు ప్రయత్నిస్తామన్నారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనతో విసుగు చెందిన తెలంగాణ ప్రజలు మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధికారం కట్టబెట్టారన్నారు. నాలుగు నెలలు గడవక ముందే, ఓపికతో వ్యవహరించాల్సిన ప్రతిపక్షం ప్రభుత్వంపై అసత్యపు ఆరోపణలు చేయడం తగదని మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# నేడు కేకేఆర్ , సీఎస్కే ఢీ

## రాత్రి 7-30కు చెన్నై లో మ్యాచ్

**మూడుకు మూడు గెలిచిన కేకేఆర్**

**నాలుగింట 2రెండు గెలిచిన సీఎస్కే**

**పాయింట్ల పట్టికలో రెండు ,నాలుగు స్థానాల్లో జట్లు**

**హెూంగ్రౌండ్ లో చెన్నై దూకుడు**

**కేకేఆర్ వరుస విజయాలకు బ్రేక్ పడేనా**



**అమ్మన్యూస్ ప్రతినిధి :** ఓవర్ ఓవర్ కు సమీకరణాలు మారి బంతి బంతికి టెన్షన్ కు గురి చేస్తూ ఆసక్తికరంగా సాగుతూ అభిమానులకు మంచి వినోదాన్ని అందిస్తున్న ఐపీఎల్ 2024 సీజన్ -17 టోర్నీలో భాగంగా నేడు రాత్రి 7-30 గంటలకు చెన్నైసూపర్ కింగ్స్ , కోల్ కతా నైట్ రైడర్స్ జట్లు తలపడబోతున్నాయి.
స్వంత మైదానంలో చెన్నై దూకుడు ని అడ్డుకోవడమంటే మాటలు కాదు . హెూంఫ్యాన్స్ కేరింతల మధ్య ఆ జట్టు రెట్టించిన ఉత్సాహంతో ఆడుతుంది.దీంతో కేకేఆర్ మూడు వరుస విజయాలకు చెక్ పడుతుందేమో చూడాలి.

### జోరుమీదున్న కేకేఆర్

కోల్ కతా నైట్ రైడర్స్ ఇప్పటికే ఈ సీజన్ లో మూడు మ్యాచులు ఆడి మూడు గెలిచి పాయింట్ల పట్టికలో రెండో స్థానంలో ఉంది. ఆ జట్టులో ఓపెనర్లు ఫిల్ సాల్ట్ , డేంజరస్ సునీల్ నరైన్ మంచి దూకుడు మీదున్నారు. టాప్ ఆర్డర్ లో రఘువంశీ, కెప్టెన్ శ్రేయస్ అయ్యర్, వెంకటేశ్ అయ్యర్, ఆల్ రౌండర్స్ అండీ రస్సెల్ , రింకూసింగ్ సమయోచితంగా రాణిస్తు జట్టుకు విజయాలనందిస్తున్నారు. ఇక మెయిన్ బౌలర్ మిచెల్ స్టార్క్ , హర్షిత్ రాణా , వైభవ్ అరోరా వరుణ్ చక్రవర్తి బౌలింగ్ ప్రత్యర్థి దూకుడుకు అడ్డుకట్ట వేస్తూ జట్టు విజయంలో కీలకంగా మారుతున్నారు.



### సీఎస్కేలో అంతా మ్యాచ్ విన్నర్లే

ఇక చెన్నై సూర్ కింగ్స్ టీంలో అందరూ మ్యాచ్ విన్నర్లే కనపడుతున్నా టైం కలసిరాక జట్టు విజయాలపై ప్రతికూల ప్రభావం పడుతోంది. 42 ఏళ్ల వయసులోనూ ధోనీ కుర్రాళ్లతో సమానంగా అదరగొడుతూ జట్టకు లో స్ఫూర్తి నింపుతున్నాడు. ఓపెనర్లు కెప్టెన్ రుతురాజ్ గైక్వాడ్ , రచిన్ రవీంద్ర అందించే శుభారంభం పైనే జట్టు స్కోర్ ఆధార పడుతోంది. ప్రస్తుతం వీరిద్దరు మంచి ఓపెనింగ్ భాగస్వామ్యాలందిస్తూ జట్టు మంచి స్కోర్ చేసేందుకు సహకరిస్తున్నారు. ఇక తర్వాత వచ్చే అజింక్యా రహానే ,డరైల్ మిచెల్ కూడా తలో చేయి వేసి స్కోర్ బోర్డును ముందుకు తీసుకు వెళ్తుంటే తర్వాత వచ్చే శివమ్ దూబె మెరుపులు మెరిపిస్తూ బుల్లెట్ వేగంతో పరుగులు చేస్తున్నాడు. ఆఖర్లో రవీంద్ర జడేజా , సమీర్ రిజ్వీ , ధోనీతో పాటు దీపక్ చహార్ కూడా మంచి షాట్స్ ఆడగలరు. ఇక ముస్తాఫిజుర్ రెహ్మాన్ , పతిరన. తుషార్ దేశ్ పాండే లాంటి బౌలర్లు జట్టకు అదనపు బలంగా కనిపిస్తున్నారు.



# జనసేనకు చిరు భారీ విరాళం

**అమ్మన్యూస్, హైదరాబాద్:** మెగాస్టార్ చిరంజీవి జనసేన పార్టీకి భారీ విరాళం ప్రకటించారు. జనసేన పార్టీకి మెగాస్టార్ చిరంజీవి రూ.5 కోట్ల విరాళం అందించారు. ముచ్చింతల్‌లో 'విశ్వంభర' షూటింగ్ జరుగుతుండగా.. అక్కడికి వచ్చిన పవన్ కల్యాణ్, నాగబాబుకి చిరంజీవి స్వాగతం పలికారు. అనంతరం విరాళానికి సంబంధించిన చెక్ అందించి వారిని ఆశీర్వదించారు. ఈ విషయాన్ని చిరంజీవి కానీ సినిమా యూనిట్ కానీ జనసేన కానీ అధికారికంగా ప్రకటించలేదు. త్వరలో ఒక అధికారిక ప్రెస్ నోట్ రిలీజ్ చేసే అవకాశం కనిపిస్తుంది. పవన్ కళ్యాణ్ పోటీ చేస్తున్న పిఠాపురం నియోజకవర్గం నుంచి కచ్చితంగా గెలుపొందుతాడని, అలాగే మిగతా అన్ని స్థానాల నుంచి జనసేన అభ్యర్థులు గెలవాలని తాను కోరుకుంటున్నట్లు మెగాస్టార్ చిరంజీవి పవన్ దృష్టికి తీసుకు వచ్చినట్లు తెలుస్తోంది.



# అన్ని అరిష్టాలకు కేసీఆరే కారణం


**అమ్మన్యూస్, ఖమ్మం :** రాష్ట్రంలో ప్రస్తుతం రైతాంగం ఎదుర్కుంటున్న నీటి కొరతతో పాటు మిగతా అన్ని అరిష్టాలకు గత కేసీఆర్ పాలనే కారణమని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండిపడ్డారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. వైరా నియోజకవర్గ కేంద్రంలో సోమవారం పర్యటించిన మంత్రి మాట్లాడుతూ కేసీఆర్ అన్నీ తానే అంటూ గొప్పలకు పోయి నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు దెబ్బతిన్నదని, ఆ పరిస్థితుల్లో నీటిని మొత్తం వేస్ట్‌గా దిగువ ప్రాంతాలకు వదిలారన్నారు. ప్రాజెక్టు పేరుతో కోట్ల రూపాయల ప్రజా ధనాన్ని కొల్లగొట్టిన నేత కాంగ్రెస్ ప్రభుత్వం వల్లనే నీటి కొరత ఏర్పడిందని విమర్శిస్తున్నారని దుయ్యబట్టారు. రైతులను రెచ్చగొట్టి సానుభూతి పొందేందుకు కేసీఆర్ నటిస్తున్నారని, ఈ విషయాన్ని రైతాంగం అర్థం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో నీటి కొరత లేకుండా చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. సాగర్ జలాలతో ఈ ప్రాంత చెరువులు, కుంటలను నింపి త్రాగునీటి ఇబ్బందులను తొలగిస్తామన్నారు. పది సంవత్సరాల బీఆర్ఎస్ పరిపాలనలో రాష్ట్రం తీవ్రంగా దెబ్బ తిన్నదని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసి నాయకులు మాత్రం లక్షల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. నీటి సమస్యపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బదనాం చేసేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని.. ఇది ఎప్పటికీ జరగదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులు, పేదల పక్షపాతి అని, వారి సంక్షేమం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉందన్నారు. వర్షాలు అనేవి ఎన్నికల కంటే ముందే వచ్చాయని, వచ్చిన నీటిని ఆ ప్రభుత్వమే నదులు పాలు చేసిందని మంత్రి మండిపడ్డారు.

# SHOWBOX

## మమిత మాయ

ప్రేమలు సినిమాతో సౌత్ ఇండియాలో ఓవర్ నైట్ స్టార్?గా మారిపోయింది కేరళ బ్యూటీ మమితా బైజు. ఈ క్యూట్ లవ్ స్టోరీలో రీనూ రాయ్ పాత్రలో అందం, సహజ నటనతో అదరగొట్టింది. ఈ మూవీతో యువతరం కలల రాణిగా మారిపోయింది మమితా. ఈ సినిమా తర్వాత దక్షిణాదిలో మరో సాయిపల్లవి అవుతుందంటూ ఇప్పటికే ఆమెపై ప్రశంసలు కురిపించారు మేకర్స్. అలాగే యూత్?లో ఈ బ్యూటీకి ఫుల్ క్రేజ్ వచ్చింది.





## ఆషికా మాయ

కన్నడ భామ ఆషికా రంగనాథ్.. తన అందాలతో తెలుగు కుర్రాళ్లని ఫిదా చేస్తుంది. తాజాగా బ్లూ శారీలో తన సోయగాలతో అభిమాలను మెస్మరైజ్ చేస్తున్నారు. దీంతో బ్లూ శారీలో భలే ఉందని నెటిజన్స్ కాంప్లిమెంట్స్ ఇస్తున్నారు. ఆషికా రంగనాథ్ యాక్ట్ చేసిన కన్నడ మూవీ ‘అవతార పురుష 2’. ట్రైలర్ లాంచ్ జరిగింది. ఆ ఈవెంట్ కి బ్లూ శారీలో వచ్చింది ఆషిక. ఆ ఫోటోలు కాస్త సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో అభిమానులు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు.